APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 16-03-2025 | సంపుటి : 15 | సంచిక : 233 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



**బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం**

2లో



**కోకాపేట టెక్ పార్క్‌లో భారీ అగ్నిప్రమాదం**

2లో

# వాళ్లంతా వేస్ట్!

- ఫస్ట్ ఆ పదవులు పీకేయండి
- సీఎం రేవంత్ కు మీనాక్షి సంచలన ఆదేశాలు
- ఇన్ఛార్జ్ మంత్రుల్ని తప్పించి ఎమ్మెల్యేలకు ఛాన్స్

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మీనాక్షి నటరాజన్ తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకుంటున్నారు. పనితీరే ఆధారంగానే పదవులు ఉంటాయని ఆమె స్పష్టం చేస్తున్నారు. తాజాగా ఆమె మరో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇన్ఛార్జ్ మంత్రులను తప్పించాలని ఆమె డిసైడ్ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వారి పనితీరుపై మీనాక్షి అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయా మంత్రుల పనితీరుపై పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే మీనాక్షికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఆమె కూడా క్షేత్ర స్థాయి నుంచి వివరాలు తెప్పించుకున్నట్లు గాంధీ భవన్ లో చర్చ జరుగుతోంది. స్థానిక నేతలతో ఇన్ఛార్జ్ మంత్రులకు సమన్వయమే లేదని ఆమె వ్యాఖ్యానించినట్లు వార్తలు వస్తున్నాయి. అధికారిక కార్యక్రమాల్లో మాత్రమే ఇంఛార్జ్ మంత్రులు



కనబడుతున్నారంటూ మీనాక్షి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రులను తప్పించి తమకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేలు కోర-ంతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇన్ఛార్జ్ మంత్రుల్ని తప్పించాలని

మిగతా 2వ పేజీలో...

# జర్నలిస్టులపై రెచ్చిపోయిన రేవంత్!

- అసెంబ్లీ సాక్షిగా జర్నలిస్టులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహావేశాలు
- ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అంటూ మండిపాటు
- ప్రభుత్వ గుర్తింపు ఉన్న వారే జర్నలిస్టులని ముఖ్యమంత్రి గగ్గోలు
- ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే బట్టలూడదీసి కొడతామంటూ హెచ్చరిక
- మీడియా గొంతునొక్కేలా చట్టాలు చేద్దామని శాసనసభ్యులకు పిలుపు
- జర్నలిస్టుల జాబితా ఇవ్వాలంటూ యూనియన్లకు సీఎం హుకుం
- ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై పలువురు జర్నలిస్టులు అసహనం
- సీఎంకు నచ్చని జర్నలిజాన్ని ప్రోత్సహించిందెవరంటూ నిలదీత



## రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

- చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి
- కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?
- బీఆరెస్ మార్చురీలో ఉందని అన్నాను
- కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం
- కేసీఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు
- సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన
- రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బీఆర్ఎస్ వాకౌట్
- గుత్తా సుఖేందర్‌రెడ్డి తాతా మధుపై అసహనం
- గుత్తా తీరును తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత

2లో

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేక కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస-్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నలిస్టులు అంటే ఎవరని... వారికి అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. జర్నలిస్టు ముసుగులో చేసే కామెంట్స్‌పై అందరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కొన్ని రెగ్యులరేషన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదో విష సంస్కృతిలా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు రేవంత్. అందుకే దీనిపై అందరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. అవసరమైతే చట్టం తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. జర్నలిస్టు సంఘాలతో మాట్లాడాలని సూచించారు. జర్నలిజం ముసుగులో కొందరు చేసే వ్యక్తిగత కామెంట్స్‌ను చూస్తుంటే తనతోపాటు చాలా మంది బాధపడుతున్నారని అన్నారు రేవంత్. ఇదే విషయం ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలిస్తే బట్టలూడదీసి రోడ్డుపైకి తీసుకొచ్చి కొడతారని హెచ్చరించారు. నీచమైన భాషతో వాళ్లు చేసే కామెంట్స్‌లో తన పేరు తీసేసి వాళ్లను ప్రోత్సహించే వాళ్ల పేర్లు పెట్టుకొని చూడాలని సూచించారు. ఆ బాధ ఏంటో అప్పుడు తెలుస్తుందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి చూసీచూడనట్టు వెళ్లిపోతున్నామని ఇకపై ఉపేక్షిస్తే ఇది మరింత పెచ్చురిల్లితుందని ఆందోళన వ్యక్తం చేశారుజర్నలిస్టులపై అసెంబ్లీలో రేవంత్ చేసిన కామెంట్స్ ఆయన మాటల్లోనే "పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పెడితే వాళ్లపై పోలీసులు కేసులు పెడితే మీకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర మాది



- పదవుల కోసం వెంపర్లాడిన వ్యక్తి ఉత్తమ్: హరీష్ రావు
- కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కొట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమదని, ద్రోహ చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు. ÷స్గా÷శిఇ గురించి నాడు కాంగ్రెస్ నేతలు మాట్లాడలేదని, పులిచింతల నిర్వాసితులకు తాము సహాయం చేశామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు

మిగతా 2వ పేజీలో...



## త్వరలో నేలపైకి సునీత

- రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్

2లో



## మరో దుందుడుకు చర్య దిశగా ట్రంప్

- 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే యోచన

2లో



## అమెరికాలో తుపాన్ బీభత్సం

- విరుచుకుపడుతున్న టోర్నడోలు..
- ఐదుగురు దుర్మరణం

అమెరికా పెను తుపాన్ కారణంగా గజగజా వణికిపోతోంది. పెద్దెత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. దుమ్ముధూళితో కూడిన బలమైన గాలులు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో 100కుపైగా కార్చిచ్చులు చెలరేగాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు ఐదుగురు మరణించినట్లు అక్కడి అధికారులు తెలిపారు.

2లో

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

- కడపలో మహానాడులో మహిళలే కీలకం
- తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన

**భీమవరం- నీలగిరివార్త :**



ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం. గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు టార్గెట్ చేయటం. నేను టార్గెట్‌నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు. టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం

మిగతా 2వ పేజీలో...




# పసుపు ధరపై బీఆర్ఎస్ నిరసన

- శాసనమండలిలో ప్లకార్డుల ప్రదర్శన
- కనీసం రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
పసుపు రైతులకు రూ.15వేల కనీస మద్దతు ధర ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనమండలి వద్ద ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చాలాకాలంగా పసుపు రైతులు ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని, పసుపు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశంపై కేంద్రం కానీ, రాష్ట్ర

మిగతా 2వ పేజీలో...

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

**కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ**

**హైదరాబాద్- నీలగిరివార్త :**



పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు.

2లో

# వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

## అందుకే యాగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమ-యంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవ-సరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు

మిగతా 2వ పేజీలో...



## రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

- రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ దేశం వదిలిపోయేలా చేస్తామని ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను

మిగతా 2వ పేజీలో...

# విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని

మిగతా 2వ పేజీలో...

## జన జీవనంలోకి మావోయిస్టులు

**భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు**

**భద్రాద్రి కొత్తగూడెం- నీలగిరివార్త :** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్?పీఎఫ్? వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు.

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

**కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ**



**హైదరాబాద్- నీలగిరివార్త :** పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపుధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు.

## పసుపు ధరపై బీఆర్ఎస్ నిరసన

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం కానీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తెలంగాణలోని పసుపు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పసుపు రైతులకు కనీస మద్ద ధర 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని, కానీ ఆ పార్టీ పసుపు రైతుల్ని మోసం చేసినట్లు కవిత ఆరోపించారు. అంతకు ముందు పసుపునకు మద్దతు కోరుతూ ప్లకార్డులతో మండలి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ర్యాలీ నిర్వహించారు.

## త్వరలో నేలపైకి సునీత

**రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్**

**వాషింగ్టన్ :** మూడోసారి రోదసీలోకి వెళ్లి అంతరిక్షకేంద్రంలోనే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే భూమ్మీద కాలుమోపే దిశగా అడుగులు పడ్డాయి. నాసా-స్పేస్ ఎక్స్‌లు తాజాగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు కెన్నడీ స్పేస్‌సెంటర్ నుంచి నింగిలోకి తీసుకెళ్లింది. దాదాపు తొమ్మిది నెలలుగా సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్అంతరిక్ష కేంద్రం లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు మూడు రోజుల క్రితం క్రూ-10 మిషన్ ను చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే చివరి నిమిషంలో సాంకేతిక కారణాలతో ఆ ప్రయోగాన్ని నిలిపేశారు. తాజాగా వారిని తీసుకొచ్చేందుకు మళ్లీ ప్రయోగం చేపట్టారు.

## మరో దుందుడుకు చర్య దిశగా ట్రంప్

**41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే యోచన**

**వాషింగ్టన్ :** ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారని సమాచారం. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం.

## అమెరికాలో తుపాన్ బీభత్సం..

**విరుచుకు పడుతున్న టోర్నడోలు.. ఐదుగురు దుర్మరణం**

**టెక్సాస్ :** అమెరికా పెను తుపాన్ కారణంగా గజగజా వణికిపోతోంది. పెద్దెత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. దుమ్ముధూళితో కూడిన బలమైన గాలులు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో 100కుపైగా కార్చిచ్చులు చెలరేగాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు ఐదుగురు మరణించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. మిస్సోరీలో బేకర్స్ ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో ధాటికి ఇద్దరు మరణించగా..పలువురికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. టెక్సాస్ పాన్ హ్యాండిల్ లోని అమరిల్లో కౌంటీలో మరో ముగ్గురు మరణించారు. మిస్సోరీలో టోర్నడోలు బెంబేలెత్తిస్తున్నాయి. దీంతో స్థానికంగా పలు భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం : బండిసంజయ్

**కరీంనగర్- నీలగిరివార్త :** రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## కోకాపేట టెక్ పార్క్‌లో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్‌లోని కోకాపేట టెక్ పార్క్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పలువురు ఐటీ ఉద్యోగులకు తీవ్రగాయాలు కాగా, కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, బిల్డింగ్‌లోని రెస్టారెంట్‌లో గ్యాస్ సిలిండర్ పేలినట్లు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. ప్రమాదం జరిగిన సమయంలో బిల్డింగ్‌లో వందలాది మంది ఉద్యోగులు ఉండటంతో అప్రమత్తమైన అధికారులు వారిని వెంటనే తగిన చర్యలు తీసుకొని బయటకు తరలించారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించింది. రక్షణ చర్యలలో భాగంగా పలు అగ్నిమాపక వాహనాలు రంగంలోకి దిగి నాలుగు గంటల పాటు మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి.

# రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని



- **చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి**
- **మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.

# కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?

- **బీఆరెస్ మార్చురీలో ఉందని అన్నాను**
- **కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం**
- **కేసీఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు**
- **సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన**
- **రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బీఆర్ఎస్ వాకౌట్**
- **గుత్తా సుఖేందర్‌రెడ్డి తాతా మధుపై అసహనం**
- **గుత్తా తీరును తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి చాలా అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఓడించిన ప్రజలే తప్పు చేశారని బీఆరెస్ నేతలు అంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు వాళ్ల స్టేచర్‌పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా అని నిలదీశారు.ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆరెస్ మార్చురీలో ఉందని తాను మాట్లాడినట్టు వివరణ ఇచ్చారు. దాన్ని కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు కేసీఆర్‌ను అనేంత కుంచిత బుద్ధి తనకు లేదన్నారు. కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి.. మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటామని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే వాటిని తీసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు రేవంత్. నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదని తెలిపారు. బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారని వాటిని రద్దు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నామని వెల్లడించారు. కోటి 30 లక్షల చీరలు నేతన్నలకు ఆర్డర్ ఇచ్చామని వివరించారు. ఒక భావోద్వేగంతో తెలంగాణను అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. నేను ఏదైనా తప్పు చేస్తే .. కేసీఆర్, బీఆర్ఎస్ క్షమాపణ చెప్పేందుకు నేను రెడీ అన్నారు. మీరు స్ట్రెచర్ గురించి మాట్లాడుతున్నారు.. మీకు స్టేట్ ఫ్యూచర్ అవసరం లేదున్నట్టు ప్రవర్తిస్తున్నారు. మార్చురీ అనే పదం పార్టీని అన్నాను...కెసిఆర్ ను కాదు అని స్పష్టం చేశారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు.

# తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర మాది

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

**కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్ల సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

## 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి..

పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్యకర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని' చెప్పారు.

## వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

మొదటిపేజీ తరువాయి..

విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

మొదటిపేజీ తరువాయి..

కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తతి ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు.

## రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హెూలీ ప్రశాంతంగా జరగకుడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయొలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిండు.. రేవంత్ రెడ్డి గారు మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండి' అని రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు.

## వాళ్లంతా వేస్ట్!

మొదటిపేజీ తరువాయి..

సీఎంకు మీనాక్షి ఆదేశాలు ఇచ్చినట్లు చర్చ సాగుతోంది. కొత్త జిల్లాల వారీగా ఇన్చార్జ్ మంత్రులను నియమించాలని సూచించినట్లు సమాచారం. సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను జిల్లాలకు ఇన్చార్జ్‌గా నియమించాలని స్పష్టం చేసినట్లు సమాచారం. దీనిపై రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే అంశంపై కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## జర్నలిస్టులపై రెచ్చిపోయిన రేవంత్!

మొదటిపేజీ తరువాయి..

పెట్టిన ఆ భాషను ఒక్కసారి చూడండి అధ్యక్ష. 2014లో కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఛానల్స్‌లో ఏదో వెటకారంతో ఏదో వేస్తే ఏడాది బ్యాన్ చేశారు. చాలా మందిని జైల్లో పెట్టారు. ఇవాళ జైలుకు వెళ్లిన అమ్మాయి కూడా అప్పట్లో జైలుకు పోయి వచ్చారు. ఎవరు జర్నలిస్టులు అని నేను ఈ వేదికపై నుంచి అడగదలచుకున్నాను. ఐఅండ్‌పీఆర్ లేదా డీఐబీపీ ఆమోదించిన పత్రికలు ప్రసార సాధనాలు, వాళ్లు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్న వాళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా అధ్యక్షా... ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడతున్నాం అధ్యక్షా... రక్తం మరుగుతుంది. ఏందా భాష అధ్యక్షా? నిజంగా మీరు మనుషులా అని అడగదలుచుకున్నాం. మీకు భార్య బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా, మీ అమ్మనో చెల్లినో ఇలా అంటే వింటారా అని నేను అడుగుతున్నాను ఈ అరెస్టును ఖండించినవాడిని. నా భార్యను బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుంది కానీ ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పిలేదా? మీరు ఏ సంస్కృతిలో ఉన్నారని అడుగుతున్నాను. తోలు తీస్తాను ఒక్కొక్కడ్ని ముఖ్యమంత్రిగా చెబుతున్నాను. బట్టలు విప్పి రోడ్డు మీద తిప్పిస్తా. ప్రజాజీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి. విశ్లేషించండి. మా గురించి మాట్లాడండి. ఇంట్లో ఉన్న ఆడబిడ్డల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. తెలంగాణ సమాజం ఇదేనా. ఈ చైతన్య ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడే మొనగాడు. ఆధిపత్యంపై కొట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని నోటికి వచ్చిన మాట్లాడించి వాటిని పోస్టు చేయించి ఇదేం పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్లకు నా పేరు తీసి మీరు పెట్టండి. మీకు అన్నం తినబుద్ధి అవుతుందేమో చూస్తాను. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైపోయినట్టా అధ్యక్ష. అట్లా అనుకుంటున్నారా. ఓపిక పట్టిన. ఇంకా ఎంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వచ్చిందని తెల్వదు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నా కాబట్టి చట్టంపై గౌరవం ఉంది కాబట్టి ఏమనకుండా ఊరుకుంటున్నాం. చంద్రశేఖర్‌రావు మీ పిల్లలకు చెప్పుఇది మంచిది కాదు. మానసికంగా కుంగదీసి దెబ్బ తీయొచ్చని అనుకుంటున్నారేమో. అలా కుదరదు. హద్దుదాటితే, మాట జారితే ఫలితం ఎలా ఉంటుందో మీరు అనుభవిస్తారు. పదవి ఎంతకాలం ఉందనేది కాదు. ఎట్ల ఉన్నామో అన్నదే నేను లెక్కగడతా. ఆత్మగౌరవం చంపుకొని లాలూచీ పడి రాజకీయం నేను చేయను అధ్యక్ష. ఉన్నంత కాలం నిటారుగా ఉంటా, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. అవసరం అయితే చట్టాన్ని సవరించే పని చేస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ఇది మంచిదా అధ్యక్ష. తెలంగాణలో ఇలాంటి సంప్రదాయం ఉందా అధ్యక్ష. తెలంగాణ ఉద్యమం పీక్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి భాషా ప్రయోగం జరగలేదు. వీటిని క్షమించే సమస్య లేదు. చంద్రశేఖర్ రావు వినండి మీ పిల్లలకు చెప్పండి. ఇలాంటి సంస్కృతిని భవిష్యత్ తరాలకు ఇవ్వదలుచుకోలేదు. ఇక్కడనే ఉప్పుపాతరేయదలుచుకున్నాను. ఎవర్నీ వదలను. ప్రజాస్వామ్యయుతంగా విమర్శించండి. సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. గౌరవిస్తాం. దీనిపై చర్చ జరగాలి. జర్నలిస్టు సంఘాలు కూడా ముందుకు రావాలి. జర్నలిస్టు అనే పదానికి అర్థమేంటో ఇవ్వండి.. ఆ లిస్టు కూడా ఇవ్వండి. ఆ లిస్టులో ఉన్న వాళ్లు ఇలాంటి తప్పులు చేస్తే ఏం శిక్ష వేస్తారో మీరు నిర్ణయించండి. ఆ లిస్టులో లేనోళ్లు జర్నలిస్టు కాదు. వాళ్లను క్రిమినల్‌గానే చూస్తాం. ఆ క్రిమినల్స్‌కు ఎట్లా జవాబు చెప్పాలో అట్లానే చెబుతాం. ముసుగేసుకొని వస్తే ముసుగు ఊడబీకి బట్టలూడదీసి కొడతాం. తమాషా చేయొద్దు. అన్ని చట్టపరిధిలోనే చేస్తాం. చట్టాన్ని ఎక్కడా దాటబోం. ప్రతి దానికి ఒక శిక్ష, విధానం ఉంది. విశృంఖలత్వాన్ని ఆపాలి. తెలంగాణ సమాజానికి చీడపురుగులా మారుతుంది. దాని నియంత్రణకు చట్టం చేద్దామని అన్నారు. ఇదిలా ఉండగా, అసలు అలాంటి జర్నలిజాన్ని ఒకప్పుడు ప్రోత్సహించిందెవరంటూ పలువురు జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. తనదాకా వస్తే గానీ.. నొప్పి తెల్వదన్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందంటూ మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలపై ఆగ్రహం వెలిబుచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 16-3-2025





## ఏపియుడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ చేసిన ప్రదీప్ రెడ్డి



నీలగిరి వార్త

మంత్రాలయం 2025 ఏపియుడబ్ల్యూజే డైరీ ని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, మంచాల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ఆవిష్కరించారు. శనివారం ఎమ్మిగనూరు లో భీమ నిలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్ రెడ్డి ఏపియుడబ్ల్యూజే డైరీ ని జర్నలిస్టుల అధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఏపియుడబ్ల్యూజే కమిటీ సభ్యులు ప్రదీప్ రెడ్డి ని శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విలేకరులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్, ప్రధాన కార్యదర్శి హుశేని, కోశాధికారి షాబువలి, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్యనారాయణ చార్యులు ,సాగర్,మండల గౌరవాధ్యక్షులు రానోజిరావు, మండల అధ్యక్షులు భీమరాయ, నాగరాజు, శివ రాం, వడ్డే వెంకట్ తదితరులు ఉన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఏర్పాట్లు

### వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



మంత్రాలయం నీలగిరి వార్త

మండల కేంద్రంలోని రామచంద్రనగర్ కాలనీలోని సెల్ టవర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కు శ్రీకారం చుట్టినట్లు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తెలిపారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి,రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఎంపిపి గిరిజమ్మ సూచన మేరకు మండల గ్రాంట్ కింద రూ 17 లక్షల రూపాయలతో అడుగు ఎత్తు పైపులతో 500 మీటర్లు మేరా డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో రాంపురం రెడ్డి సోదలు భూమి పూజ చేసిన అనంతరం పనులు మొదలు పెడతామని చెప్పారు.

## గవర్నర్ ప్రసంగాన్ని బిఆర్ఎస్ పార్టీ అవహేళన చేసింది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కూకట్ పల్లి మార్చి 15 నీలగిరి వార్త

ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను గవర్నర్ తన ప్రసంగంలో పొందుపరుస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నారు. ఏ ప్రభుత్వమైనా అదే పని చేస్తుందని అది బిఆర్ఎస్ సభ్యులకు కూడా తెలుసు అని అయినా గవర్నర్ ప్రసంగం గాంధీభవన్ లో కార్యకర్త ప్రసంగాల్లో ఉందని బిఆర్ఎస్ పార్టీ అవహేళన చేసింది. ఇది సరైన పద్ధతి కాదని ఆయన ఘాటుగా విమర్శించారు. గతంలో మహిళ గవర్నర్ ను అవమానించిన చరిత్ర ఆ పార్టీదని ఆయన విమర్శించారు మరోవైపు కేసీఆర్ పై ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండిస్తూ బిఆర్ఎస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. ముఖ్యమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ కెసిఆర్ పై తాను చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టడంపై సీఎం స్పందించారు. బిఆర్ఎస్ ఒకప్పుడు అధికారంలో ఉండే తర్వాత ప్రతిపక్షాన్ని పడిపోయిందని అనంతరం ఎనిమిది ఎంపీ సీట్లు కోల్పోయి గుండు సున్నాకూ పడిపోయి మార్చురీకి వెళ్లిందని అన్నాను. అలా మాట్లాడిన తప్ప కానీ తాను కేసీఆర్ నీ అన్నట్లు హరీష్ రావు కేటీఆర్ చిత్రీకరిస్తున్నారు అలాంటి స్వభావం నాది కాదు అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఆంధ్రప్రదేశ్ నిర్ణయాలు తీసుకుంటే అడ్డుకోవాల్సింది పోయి రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిని వచ్చిందెవరు అని ఆయన కేసీఆర్ పై సెటైర్లు వేశారు. ఇప్పటివరకు ఆయన జీతం గా 57 లక్షల ప్రభుత్వ సొమ్ము తీసుకొని రెండుసార్లు అసెంబ్లీకి వచ్చారు. తమ ఎమ్మెల్యేలను రెబిస్ వ్యాక్సిన్ రియాక్షన్ వచ్చినట్లు తయారు చేశారు. కుటుంబీకుల వల్ల ఆయనకు ప్రాణా హాని ఉంది. కాబట్టి సెక్యూరిటీ పట్టుకున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఉద్దేశించి ఎద్దేవా చేశారు.

## స్కానింగ్ సెంటర్‌లను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు

### గర్భస్థ పిండ లింగా నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆదేశాల మేరకు శనవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో (పీసీపీ ఎన్ డి టి )గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అనే కార్యక్రమం పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ లోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయడం జరిగినది తనిఖీల లో గుర్తించబడిన లోపాలను రికార్డులను ఫామ్ ఎఫ్ ఆడిట్లను పరిశీలించి సరి చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు రేడియాలజిస్టులకు వివరించడమైనది ఈ కార్యక్రమంలో పిఓఎం హెచ్ఎన్ ఇంచార్జ్ డాక్టర్ సంపత్ కుమార్ బాలయ్య డిఇఓ మహేష్ పాల్గొన్నారు.

# పీఆర్సీ ఫట్.. డీఏలూ డౌటే..?

**ఉద్యోగుల ఆశలపై సర్కారు నీళ్లుబి**

**సీఎం వ్యాఖ్యలపై ఉద్యోగుల ఫైర్..**

**మెరుగైన ఫిట్‌మెంట్‌పై అనుమానాలుబి**

**రిటైర్మెంట్ బెనిఫిట్లు, బిల్లులతో పాటు డీఏలు,**

**పీఆర్సీ కోసం కోర్టుకెళ్లాల్సిన పరిస్థితి**



కూకట్ పల్లి మార్చి15 నీలగిరి వార్త

తెలంగాణలో తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలో 5 డీఏలు పెండింగ్‌లో లేవు. కేవలం 3 రాష్ట్రాలు మాత్రమే ఉద్యోగులకు డీఏ బాకీపడ్డాయి. కేంద్రం ప్రభుత్వం ప్రతి 6 నెలలకోసారి టంచన్‌గా డీఏ విడుదల చేస్తున్నది. కానీ, మన దగ్గర 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. జూలై వస్తే ఉద్యోగులకు ఆరో డీఏ బాకీపడ్డట్టే. ఇక పీఆర్సీ గురించి ఊసేలేదు. 2023 జూలై 1 నుంచి కొత్త పీఆర్సీ అమలు చేయాల్సి ఉంది. పీఆర్సీ కమిటీ తన నివేదికను సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ దాన్ని స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. దీంతో డీఏ లు, మెరుగైన ఫిట్‌మెంట్ కోసం ఉద్యోగులు పోరాటానికి సిద్ధపడుతున్నారు. ఇప్పటికే రూ.8 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నా యి. సీపీఎస్ ఉద్యోగుల వాటా రూ.2 వేల కోట్లు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి. దీంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. రేపు డీఏలు, పీఆర్సీల కోసం కూడా కోర్టుకెళ్లాల్సిన రోజులొస్తాయేమోనని ఓ ఉద్యోగ సంఘం నేత వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 'మొత్తం ఖాజానా మీకే అప్పగిస్తా.. మీరే పంచండి' అని సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డే అన్నారంటే ఉద్యోగులకు ఏమీ ఇవ్వబోమని చెప్పినట్టేనని ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు.

**ఉద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత..**

దీపావళి తర్వాత ఆర్థికేతర డిమాండ్లు, ఏప్రిల్ తర్వాత ఆర్థికపరమైన డిమాండ్లను పరిష్కరిస్తామని ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చింది. జేఏసీ నేతలు 54 డిమాండ్లను సర్కారు ముందుంచారు. వీటిలో ఆర్థికేతర డిమాండ్లు 33, ఆర్థిక పరమైనవి 21 ఉన్నా యి. తొలుత ఆర్థికేతర డిమాండ్లపైనా పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు కోరినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఇప్పటికే దీపావళితోపాటు కొత్త సంవత్సరం, సంక్రాంతి కూడా పోయి ఉగాది రాబోతున్నది. కానీ, ఉద్యోగ సంఘాల డిమాండ్లలో ఇప్పటివరకు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదు. ఆర్థికేతర డిమాండ్లనైనా ప్రభుత్వం పరిష్కరించలేకపోయింది. ఆర్థికేతర డిమాండ్లను కూడా పరిష్కరించకపోతే ఎట్లా అని ఉద్యోగ సంఘాల నేత లు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగుల సమస్యలను విన్నవించేందుకు వెళ్లిన తమను మంత్రులు, ఐఏఎస్ అధికారులు అవమానించినట్టు ఆరోపిస్తున్నారు. ఈ అవమానాలతోపాటు డిమాండ్ల పరిష్కారంలో సర్కారు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రంగా రగిలిపోతున్నారు.

'రాష్ట్ర ఖజానా మొత్తం ఉద్యోగస్తులకు అప్పగిస్త. పైసా పైసా మొత్తం లెక్క మీకే అప్పజెప్త. ఒక్క పైసా కూడా నా దగ్గర పెట్టుకోకుండా మొత్తం పైసల్ ప్రభుత్వ ఉద్యోగులకు అప్పజెప్త. ఆఖరికి నా నెల జీతం కూడా మీకే ఇస్తా. ఏది ఎట్ల పంచాలో మీరే చెప్పండి. ఈ నెల జీతాలివ్వలేని పరిస్థితి ఉంటే రిజర్వ్ బ్యాంక్‌లో తలకాయ తాకట్టుపెట్టి రూ.4 వేల కోట్లు తెచ్చి జీతభత్యాలిచ్చాం. మీరేమో డీఏలు, కరువు భత్యాలు అడుగుతున్నరు'.

**ఇటీవల రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలు...**

మేమేమైనా కొండమీది కోతిని అడుగుతున్నమా? గొంతెమ్మ కోరికలు కోరుతున్నమా? మాకు దక్కాల్సినవి, న్యాయమైనవే అడుగుతున్నం. కేంద్రం ప్రభుత్వం డీఏలు ఇవ్వడం లేదా? ఎప్పటికప్పుడు వేతన సవరణ చేయడం లేదా? ఉద్యోగులుగా మేం అడగడమే పాపమైనట్టు, మేం అడగడమే మానేయాలన్నట్టుగా సీఎం మాటలున్నాయి. అంటూ పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఉద్యోగ సంఘాల జేసీఏ నేత ఆవేదన చెందుతున్నారు.

## ఘనంగా పేదల పెన్నిధి కలకోటి మహేందర్ జన్మదిన వేడుకలు

### సైన్డ్ రైతుల హక్కుల కోసం పోరాటం చేసి పేదలకు ఉచితంగా న్యాయాన్ని అందిస్తున్న న్యాయవాది....



కూకట్ పల్లి మార్చి15 నీలగిరి వార్త

పేద,దళిత,పీడిత,తాడిత, ఆదివాసీ,అణగారిన బీసీ,మహిళ వర్గాలకు ఉచితంగా న్యాయసలహాలు,సూచనలు, సహాయాన్ని అందిస్తూ పేదల పెన్నిధిగా ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) అధ్యక్షుడు కలకోటి మహేందర్ నిలిచిపోయారని దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకుడు తెలంగాణ కొమురయ్యలు కొనియాడారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ ఏరియాలో సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలకోటి మహేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మాదాసి సురేష్,తెలంగాణ కొమురయ్య మాట్లాడుతూ అసైన్డ్ రైతులకు పూర్తి హక్కుల కోసం ఏబీఎస్ ను ఏర్పాటు చేసి కలకోటి మహేందర్ పోరాడారని ఆయన పోరాటంతో ప్రభుత్వాలు దిగివచ్చి అసైన్ రైతులకు పూర్తి హక్కులు ఇస్తామని ప్రకటించాయని గుర్తు చేశారు.కలకోటి మహేందర్ మాట్లాడుతూ తన బొందిలో ప్రాణం ఉన్నంతవరకు, తన గొంతులో ఊపిరి ఉన్నంతవరకు పేదల కోసం పోరాడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మంద నవీన్,వేల్పుగొండ నర్సింగరావు,డిబీఎఫ్ జిల్లా నాయకులు మోరే ఐలయ్య,మాట్ల మురళి,గొడిశాల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘాజీ నగర్‌లో ప్రారంభమైన హోలీ వేడుకలు

**అంబరాన్నంటిన హోలీ సంబరాలు**

**9 తండాలతో వేలాదిమంది గిరిజనులతో**

**పండుగ సంబరాలు**

**హైందవ గిరిజన సంస్కృతి ప్రతిబంధించే విధంగా**

**జరిగిన హోలీ సంబరాలు**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణలోనే అత్యంత వైభవోపేతంగా నౌ నగ్రి దేవ్ సాత్ నగ్రి ఆశీస్సులతో తండాలతో నిర్వహించే హోలీ వేడుకలు అంబరాన్నంటాయి . ఘాజీ నగర్, కారోబాయ్ తండా, వర్తే తండా, మంత్రా తండా, గుడి తండా తో పాటు పరిసర ప్రాంత తండాలతో హోలీ సంబరాలు శనివారం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. హైందవ సాంప్రదాయం తో పాటు గిరిజన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా మూడు రోజులగా జరుగుతున్న హోలీ సంబరాలు శనివారం తెల్లవారుజామున కాముడీ తో మొదలైనాయి వేలాదిగా తరలివచ్చిన తాండ గ్రామ ప్రజలు కాముడు దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేనావత్ జీవన్ కుమార్ కరోబార్ మాట్లాడుతూ గేరియా పెళ్ళికాని యువకుడితో ప్రారంభమైనయని ఆయన తెలిపారు. సాంప్రదాయంగా వచ్చే ఈ పండుగలో ఆచార వ్యవహారాలతో పాటు సాంప్రదాయాలను కొనసాగిస్తూ గ్రామ పెద్దల ఆశీస్సులతో మగపిల్లల కు దుండు కార్యక్రమాన్ని నిర్వహించి ఆదివారం కేస్లా పువ్వులతో పాక్ రంగుల పండుగను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మరుసటి రోజు గోట్ మేకలను బలిస్తూ కుటుంబాన్ని సభ్యులతో పండగను పరిసమాప్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ కారోబార్ నేనావత్ జీవన్ కుమార్ బిఎస్ఎన్ఎల్, డి. ఈ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాన్య బావజీ, మోహన్ డావో, నాయక్ సేవ్య, గ్రామ పెద్దలు కిమ్యా నాయక్ జాయింట్ కలెక్టర్ సిరిసిల్ల, గేరియా ప్రశాంత్ ,మాజీ ఎంపీటీసీ లక్కీ దాస్ మాజీ సర్పంచులు బద్దు, వి .బలరాం, మంజ్యా తండా, సేవ్యతండా , కారోబార్ తండా, గుడి తండా, వర్త్య తండా, చింత చెట్టు తండా, పులిచింత తండా, హర్యా తండా, పత్యా తండా, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా ఉద్యోగాల్లో న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ

### ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలి.. నద్దునూరి రఘు మాదిగ



కూకట్ పల్లి మార్చి15 నీలగిరి వార్త

ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రధానంగా విద్యా ఉద్యోగాల్లో మాదిగలకు తగిన వాటా లభించాలనే లక్ష్యంతో జరుగుతుందని కనుక ఈ ఉద్యమాన్ని న్యాయమైన ముగింపు జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు నదునూరి రఘు డిమాండ్ చేశారు ఈ రిలే దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మండల నాయకులు కొమ్ముల సురేష్, మాదిగ పెండల బిక్షపతి మాదిగ హర్షం రామకృష్ణ మాదిగ ఎలుకటి రవి మాదిగ తుడుం స్వామి మాదిగ తుడుం రమేష్ మాదిగ ఎలుకటి ప్రభాకర్ మాదిగ కొత్త సంజీవ మాదిగ వెలగొండ ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## శివ కళ్యాణం పై శీత కన్ను..?

### విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



దక్షిణ కాశీగా పేరు గాంచిన తెలంగాణ రాష్ట్రములో ప్రసిద్ధిగాంచిన శ్రీపార్వతీ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానంలో శివకళ్యా ణంపై ఆలయ అధికారులు శీత కన్ను ప్రదర్శి స్తున్నారు. ప్రతి సంవత్సరం శివ రాత్రి తర్వాత వచ్చే పౌర్ణమి తర్వాత రోజున జరిగే "శ్రీ శివ కళ్యాణం "ప్రచారం లేక పోవడం మామిడి తోరణాలు అరటి చెట్లు ఏర్పాట్లు లేకపోవడం ఇతర పనులు తూతూ మంత్రంగా జరుగుతున్నాయి కాబట్టి అధికారులు ప్రభుత్వం సత్వరమే మేలుకొని విస్తృత ఏర్పాట్లు చేసి భక్తులకు వసత సౌకర్యాలు త్రాగునీరు మజ్జిగ ఉచిత ప్రసాద వితరణ భక్తులు అందరూ కళ్యాణ వేడుకలు చూసేటట్టు ఎల్ఈడి స్కీన్ లతో ఏర్పాటు చేసి ప్రచార రథంతో పట్టణంతోపాటు పరిసర గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు నాయకులు డిమాండ్ చేస్తున్నారు ప్రచార రథాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు.

# దేవుని పేరుతో భక్త జనులకు నెత్తిన శటగోపం ఫిర్యాదు చేయటంతో మోసగాళ్ళఅరెస్టు

శేరిలింగంపల్లి ( కాప్రా ). నీలగిరి వార్తలి





జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని శివ సాయి నగర్ (కాప్రా డివిజన్) లో స్థానికం గా నివాసం ఉంటున్న ఎస్ సి రాకేష్ మరియు అతని కుటుంబ సభ్యుల పై మేడ్చల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ వారు ఐపీసీ సెక్షన్ 406 ,420 ,471, ఆర్ / డబ్ల్యూ-120 – బి ప్రకారం ఎఫ్ ఐ ఆర్ ఎన్ నమోదు చేసియున్నారు . కేసు వివరములను పరిశీలించగా కాప్రా డివిజన్ పరిధి లోని శివ సాయి నగర్ కాలనీ అధ్యక్షులు యు. శ్రీనివాస్ ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానికంగా నివాసం ఉంటున్న ఎస్ సి రాకేష్ మరియు అతని కుటుంబ సభ్యులు ప్లాట్ నెంబర్ .128లో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధము గా ఒక దేవాలయం ను నిర్మించి ఆ దేవాలయం పేరు మీద ఇంటి నెంబర్ ను పొంది ఆ ఇంటి చిరునామా తో శ్రీ ముత్యాలమ్మ మల్లికార్జున స్వామి ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఎస్.సి రాకేష్ కు సంబందించిన కుటుంబ సభ్యులు మాత్రమే ట్రస్ట్ సభ్యులు గా ఉంటూ అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న మనోజ్ ఎంక్లేవ్ అధ్యక్షులు శివరాజ్ సహాయం తో ప్రజల వద్ద నుండి అన్యాక్రాంతము గా నిధులను వసూలు చేసి వాటిని దుర్వినియోగం చేసారు అనే అభియోగం తో జవహర్ నగర్ పోలీస్ లు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. వీరి పై ఛార్జ్ షీట్ నమోదు చేసి సోమవారం నాడు కోర్ట్ కు హాజరు పర్చనున్నారు.

# బీసీలకు మద్దతు సినీ యాక్టర్ సుమన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వృత్తిదారుల సంఘం రాష్ట సలహాదారి బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఈ సందర్భంగా బీసీలకు మద్దతుగా అండగా ఉంటానని సినీ హీరో సుమన్ మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీసీల బలోపేతానికి నేను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్లో బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పనకై మీ మద్దతు కావాలని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ మేము సైతం బీసీలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము బీసీల హక్కులకై పోరాటంలో భాగస్వాములమైతామని అన్నారు నాయకులు టీఎస్ జీఎం టీవీఎస్ రాష్ట్ర సలహాదారి జాతీయ బీసీ కౌన్సిల్ మెంబర్ మహేంద్ర నాథ్ యాదవ్ సర్పంచుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లు 11% అమలు చేయాలని డిమాండ్



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 16

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష 4వ రోజు కు చేరుకోవడం జరిగింది మండల కేంద్రం లో మండల ఇన్చార్జ్ కొడిశాల లింగయ్య ఆధ్వర్యంలో శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్న దీక్ష ఈ దీక్షను బిజెపి నాయకులు ధనియాల సంబయనాయుడు ప్రారంభించగా బి ఆర్ ఎస్ నాయకులు మద్దతు పలికారు మద్దిరాల మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ పార్టీ నాయకులు కార్యకర్తలతో వచ్చి ఎస్సీ వర్గీకరణ పై నిరసన దీక్షకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎస్సీ వర్గీకరణ కోసమేనని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం మాల మాదిగల మధ్య గొడవలు పెట్టకుండా ఏబిసిడి వర్గీకరణను చిత్తశుద్ధితో కులాల ప్రాతిపదికన చేయాలని డిమాండ్ చేశారు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ బి సి డి రిజర్వేషన్లను అమలు చేయకుండా జాప్యం చేస్తూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే రిజర్వేషన్లను అమలు చేస్తానని చెప్పి వేల ఉద్యోగాల నోటిఫికేషన్ నియామకాలు చేసుకుంటూ మాదిగ మాదిగ ఉప కులాలకు అన్యాయం ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే నోటిఫికేషన్లు గాని ఉద్యోగ నియామకాలు గాని నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ దీక్షకు మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పాతూరు లింగయ్య మాజీ డైరెక్టర్ రేసు వెంకన్న పోలుమల్ల గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు అంజపల్లి వెంకన్న సూరారపు రాజు మాజీ సర్పంచ్ సుంచు మధు గోల్కొండ మల్లేష్ వడ్డానం మధుసూదన్ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాంపాక సత్తయ్య మాదిగ ధర్మారపు రామచంద్రు వంగూరి వినయ్ రాంపాక నాగరాజు మాజీ వార్డ్ మెంబర్ రాంపాక వెంకన్న పుల్లూరి వంశీ రాంపాక రవి రాంపాక సుధాకర్ బైండ్ల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు దండే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్‌లో నిరసన



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

తెలంగాణ శాసనసభలో టిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట శాసన సభ్యులు జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నిరసన నిలిపారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కాపుల సూరిబాబు, తూతీక ప్రకాష్, అంబటికర్ర కృష్ణ, నానిపల్లి శ్రీను, బాసిపోయిన మోహన్ రావు,రావూరి రవికిరణ్, బద్ది బాబి,ఇమంది నాగేశ్వరరావు, మురాలడానియల్ ప్రదీప్, మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి,తెల్లం రాణి, గంపల రవి కుమారి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో హద్దులు మీరుతున్న జర్నలిస్టులు: సీఎం రేవంత్ రెడ్డి

## జర్నలిస్టు ముసుగులో ఉన్న వారిని గుడ్డలూడదీసి రోడ్ల మీద తింపిస్తా

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త



సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ.. ఊరుకోన ని,సీఎం రేవంత్ రెడ్డి, స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ప్రజా జీవితంలో ఉన్నందు న ఓపిక పడుతున్నానని ఆయన అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులతో తిట్టించి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారని ఆయన హెచ్చరించారు. ఎవరి పడితే వాళ్ళు ఛానల్ పెట్టుకుని ఇష్టాను రాజ్యాంగ మాట్లాడితే వాళ్లు జర్నలిస్టులు అవుతారా? అని ఆయన ప్రశ్నించారు.సోషల్ మీడియాలో హద్దు మీరుతున్న వారిని బట్టలూడదీసి రోడ్లమీద తిప్పిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హెచ్చరిచారు. జర్నలిస్టు రేవతి,అరెస్టు విషయంలో బీఆర్ఎస్ వైఖరిపై సీఎం మండిపడ్డారు. ఇవాళ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి.. కొందరు పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి పార్టీ ఆఫీస్ లోనే పెట్టి వీడియోలు రికార్డు చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు పెటితే వాటిపై పోలీసులు కేసు పెట్టిఇద్దర్నిఅరెస్టు చేశారు. దానికి బీఆర్ఎస్ నేతలకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో వాళ్లు పెట్టిన భాష ఓ సారి వినండి. జర్నలిస్టుల ముసుగులో మమ్మల్నీ మా ఇంట్లోని మహిళలపై ఇష్టారీతిలో తిట్టిస్తున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. ఆ భాష వింటే రక్తం మరుగుతుంది. కుటుంబ సభ్యులను అం తేసి మాటలు అంటుంటే మీరసలు మనుషులేనా? మీకు భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో, మీ చెల్లినో, మీ భార్యనో ఈ రకంగా మాట్లాడితే మీరు వింటా రా? అని ప్రశ్నించారు. నా భార్య, బిడ్డను తిటుతుంటే నాకు నొప్పి అవుతుంది. కానీ ఓ ఆడబిడ్డను అవమానిస్తుంటే మీకు నొప్పికాదా? ఏ సంస్కృతి లో ఉన్నారు. ముఖ్య మంత్రిగా చెబుతున్నా.. ఒక్కొక్కరి తోడ్కలు తీస్తా. రాజకీయ జీవితంలో ఉన్నది మేము మమ్మల్ని విమర్శించండి. మా పని తీరుపై ప్రశ్నించండి అన్నారు.ఆ రకమైన భాషను ఆడపిల్లలే రికార్డు చేయించి తమ ప్లాట్ ఫామ్ లపై పోస్టులు చేస్తే ఇది మంచి పద్ధతా అని నిలదీశారు. ఇలాంటి వారు కోర్టులకు వెళ్లి బెయిల్ తెచ్చుకుం టామనుకుంటున్నారేమో అవసరం అయితే చట్టాన్ని సవరిస్తామన్నారు. వీటిని క్షమించే ప్రసక్తే లేదని, ఉక్కుపాతరేస్తామని హెచ్చరించారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కృషి చేయాలి

- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.
- పెద్దవారిని మహిళలను గౌరవించాలి.
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు సద్వినియోగం చేసుకోవాలి.
- నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల: పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు మునగాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాల నందు విద్యార్థులకు లక్ష్యాలు సాధించడం, మంచి అలవాట్లు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు నందు జిల్లా ఎస్పీ శ్రీ కే నరసింహ ఐపిఎస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించి వారిలో ఉత్సాహం నింపినారు. ఎస్పీ గారు చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు సామాగ్రి అందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ,యువత విద్యార్థులు దేశ సంపద దేశ భవిష్యత్తు విద్యార్థులు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో యువతలో మార్పు రావాలి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతగా నడుచుకోవాలని కోరారు. తోటి విద్యార్థులతో మంచిగా కలిసిమెలిసి ఉండాలి అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను పెంచుకొని అవి సాధించే దిశలో కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి స్థాయికి గురువులకు తల్లిదండ్రులకు సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వాలు మంచి వసతులతో మంచి విద్యాబోధనని అందిస్తున్నాయని ప్రతి ఒక్కరు చదువుల్లో ముందుండాలని కష్టపడి చదువుకోవాలని నేర్చుకోవాలన్న తపన ప్రతి వారిలో ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే అంశాలను శ్రద్ధగా ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం చాలా ఉన్నది విద్యార్థులు దాని ప్రభావానికి లోనవలుండా మంచి కోసం సద్వినియోగం చేసుకోవాలి. రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూల, సైబర్ మోసాల నిర్మూల, మహిళలపై వేధింపు, బెట్టింగ్ లులాంటి సామాజిక అంశాలు అసాంఘిక చర్యలు నిర్మూలించడంలో సమాజంలో చైతన్యం కలిగించాలి అన్నారు. బాధ్యతగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అవుతుంది, భవిష్యత్తు నాశనం అవుతుంది డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అన్నారు. మహిళలను పెద్దవారిని గౌరవించాలి అని కోరారు. కార్యక్రమంలో మునగాల సర్కిల్ సీఐరామకృష్ణా రెడ్డి, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, పోలీస్ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు గూర్చి తాసిల్దార్‌కు వినతి

## ఎన్యుజె ఐ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడలో గత పదేళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవు. గత పదేళ్లుగా వివిధ పత్రికలలో పనిచేస్తూ అక్రిడిటేషన్లు ఐడీ కార్డులు కలిగివున్నారు. మరి కొంతమంది గతంలో అక్రెడిటేషన్లు కలిగివుండి ప్రస్తుతం అక్రిడిటేషన్లు లేవు. అయినప్పటికీ పత్రికా సంస్థల ఐడీ కార్డులతో పాత్రికేయ వృత్తిలో చాలా కాలం నుండి కొనసాగుతున్నారు. కావున వేములవాడలో ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు రాని సుమారు మరికొంతమంది జర్నలిస్టుల కోసం ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ జర్నలిస్టులందరూ తగిన ఆర్థిక స్థోమత కలిగిన వారు కాకపోవడంతో పాటు చిన్న పత్రికల పాత్రికేయులుగా ఉంటూ స్వంత స్థలం లేక స్వంత ఇంటిని కూడా నిర్మించుకోలేక అద్దె ఇళ్లలో ఉంటూ జీవిస్తున్నారు. ఈ విషయాన్ని తమరు గుర్తించి వారందరికీ అక్రిడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి. చేశారు కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా టియుజెఐ అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్ వేములవాడ ఎన్యుజెఐ అధ్యక్షుడు కోడం కనకయ్య ఏనుగుల శ్రీనివాస్ దూస రాజేందర్ చిలుక దేవదాస్ గున్నాల నరేష్ గుడిసె హరీష్ నుక సంతోష్ చిట్టిమల్ల చంద్రశేఖర్ నర్సింగోజు రామ్ కిషన్ కోలగాని చందు రాగుల రాంప్రసాద్ జక్కుల మహేష్ కార్తీక్ చౌటుపల్లి వేణు కోడం సురేష్ సుల్తాన్ శేఖర్ చందనం ప్రవీణ్ నరసయ్య చిలుక బాబు తాటిపల్లి స్వామి తో తదితరులు పాల్గొన్నారు...

# భరోసా కేంద్రాన్ని సందర్శించిన కామారెడ్డి జిల్లా ఎస్పి

- మహిళలకు అండగా భరోసా కేంద్రం
- తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి :
- జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ “భరోసా సెంటర్” అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. వడ్లురు రోడ్డు కు గ్రీన్ హోమ్ లో గల భవనంలో వున్న భరోసా సెంటర్ ను జిల్లా ఎస్పి సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, పోలీసులు సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ‘భరోసా’ కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు.

అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన ఎస్పి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహ రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, భరోసా సెంటర్ యస్ఐ జ్యోతి, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి ఘనంగా సన్మానం



తాండూరు / నీలగిరి వార్త ప్రతినిధి :

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం వికారాబాద్ జిల్లాకు జాన్ వెస్లీ వచ్చిన సందర్భంగా వికారాబాద్ గెస్ట్ హౌస్ లో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్, బుగ్గప్పలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూరి గుడిసె వాసులకు చీరల పంపిణీ



శేరిలింగంపల్లి. నీలగిరివార్త

జరిగిన హోలీ పండుగ సందర్భంగా జీడిమెట్ల పరిధిలో ఉన్నటువంటి ఆ పూరి గుడిసెల మహిళలకి మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి ని ఆదేశాల మేరకు చీరలు పంపిణీ చేయడం జరిగింది ... దీని పట్ల ఇంతకుముందు మేము చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో వాళ్లకు చీరలు తెస్తామని మాట ఇవ్వడం జరిగింది. నిలబెట్టుకోవడం జరిగింది అదేవిధంగా అక్కడ ఉన్న చిన్న పిల్లలు నిన్న జరిగిన హోలీ పండుగ వాళ్ళు చేసుకోలేదని మాకు తెలియజేశారు.. మేము వాళ్లకి మాట ఇవ్వడం జరిగింది పండుగ ఆ పూరి గుడిసెలో ఉండే చిన్నారుల మధ్యలో మేమంతా కలిసి జరుపుకున్నాము.. కట్టెబోయిన శివకుమార్ యాదవ్, అభ్యుదయ రాజ్, నాని నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వేధింపులు భరించలేక మద్దికుంట గ్రామ వ్యక్తి గుండెపోటుతో మృతి






కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామనికి చెందిన చిదుర విట్టల్ ఫైవ్ స్టార్ ఫైనాన్స్ బాధలు భరించలేక గుండె పోటు రావడంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా విట్టల్ భార్య చిదుర నాగరాణి, తమ్ముడు చిదుర పాండు, గ్రామానికి చెందిన వడ్ల రత్న చారి, సాయవ్వ , రఘుపతి రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు ఐదు రోజుల క్రితం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వాళ్ళు ఇంటికి వచ్చి, ఇంటికి కలర్ వేసి వేలం పాట వేస్తామని పక్కవారికి చెప్పడంతో ఇట్టి విషయన్ని చిదుర విట్టల్ కు చెప్పడంతో గుండెపోటు రావ డంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లడం జరిగింది.నిన్న మధ్యాహ్నం మృతి చెందడం జరిగిందని, మృతి గల కారణం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ అన్నారు. ఫైవ్ స్టార్ ఫైనాన్స్ బాధలు తట్టుకోలేక గుండెనొప్పి రావడం జరిగిందని, ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వాళ్లు కనీసం ఇన్సూరెన్స్ కూడా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, గత ఏడు సంవత్సరాల క్రితం స్టార్ ఫైనాన్స్ లో 7 లక్షల రూపాయలు తీసుకుంటే , ఇంకా 9లక్షలు కట్టాలని అంటున్నారని, అతని కట్టాల్సింది మాత్రం రెండు లక్షలు మాత్రమే ఉంటాయని వడ్డీ ,చక్రవడ్డీ , బారువడ్డి అన్ని కలిపి వసూలు చేస్తున్నారని, ఒకవేళ కట్టకపోతే ఇంటిని వేలం పాట వేసి కట్టించుకుంటామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అధికారులు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వారి పైన చర్యలు తీసుకొని మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం

## చేసుకొన్న ప్రిన్సిపల్ కమీషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ -4 దండా శ్రీనివాస్ %X=ూ%, వారి సతీమణి లక్ష్మి తాయారు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం నిమిత్తం ప్రిన్సిపుల్ కమీషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ -4 దండా శ్రీనివాస్ ఐఆర్ఎస్ , వారి సతీమణి లక్ష్మి తాయారు భద్రాచలం విచ్చేశారు. స్వామి వారి దర్శనం ఆలయ మర్యాదలతో దేవస్థానం సిబ్బంది చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, ఖమ్మం ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్స్ నెల్లూరు సింధు, ఇట్టా ఉమామహేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక, మరియు రాజేందర్ రెడ్డి చారుగుళ్ల శ్రీనివాస్, సురే వెంకట చెంచు సుబ్బారావు,ఇన్కమ్ టాక్స్ సూపరింటెండెంట్, ఇన్స్పెక్టర్స్ పలువురు ఇన్కమ్ టాక్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయలో దర్శనం ఏర్పాట్లను ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరము

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ పేర్కొన్నారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధ ఆధారిత ఎఫ్ ఎల్ ఎన్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన తల్లిదండ్రులకు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ విద్యార్థులకు సులభంగా మౌలిక భాషా గణిత సామర్థ్యాలను సాధించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తమకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టరు కిరణ్మయి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారులు తిరుపతి రెడ్డి, అమర్ సింగ్, ప్రధానోపాధ్యాయులు రామచందర్, కాల్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేసి నిరుపేదలకు ఇవ్వాలి... అల్లాడి పాల్ రాజ్ డిమాండ్



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

స్థానిక ఏఎంసీ కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.... పట్టణంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇందిరమ్మ పథకం కింద పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని అన్నారు.

ప్రజా సమస్యల మీద మాల మహానాడు ఎప్పుడు పోరాటం చేస్తుందని, ప్రతి పేద కుటుంబానికి భూమి, విద్య, ఉద్యోగం, కలిగి ఉండాలని అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకి న్యాయం జరుగుతుందని అనుకుంటే అన్యాయం జరిగిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకుంటే ఆశ నిరాశగా మిగిలిందని ఆవేదన వ్యక్తపరిచారు. భద్రాచల పట్టణంలో సొంత ఇల్లు లేక అనేకమంది నిరుపేదలు దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, భద్రాచల పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇల్లులుగా కేటాయించి నిరుపేదలకు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అద్దె ఇళ్లలో ఉంటూ రోజువారి కూలికి వెళ్తూ దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, కరెంటు చార్జీలు కట్టలేక ఇంటి అద్దెలు కట్టలేక సతమతం అవుతున్నారని అన్నారు. భారతదేశం స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న ప్రజలు మరింత పేదలగానే మిగిలిపోతున్నారని, ప్రభుత్వాలు మారిన,పేదల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కలలు సహకారం చేయాలనుకుంటే ముందుగా అర్హులైన పేదలకు సొంతింటి కలను నెరవేర్చి చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో గుంట.కిషోర్, నాని, గుండు.జిమ్మీ, కిట్టు , మింటు, ఏసుబాబు, శాంతి రాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు : తహశీల్దార్ సునీతా

**ముదిగొండ నీలగిరి వార్త మార్చి 15.**



ముదిగొండ, మార్చి 15: ముదిగొండ మండల పరిధిలో ఇసుక రవాణా పై నియంత్రణను కట్టుదిట్టం చేస్తామని మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ స్పష్టం చేశారు. అధికారిక అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే, సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.

**కానీవిల్లు ప్రక్రియ:**

పెద్ద మండవ, గంధసిరి మున్నేరు ప్రదేశాల నుంచి ఇసుక రవాణాకు అనుమతి పొందాలంటే రూ.1500తో డీడీ చెల్లించి తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం అధికారికంగా కూపన్లు మంజూరు చేస్తామని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా వే బిల్లులు కూడా తీసుకోవాలని సూచించారు.

**అక్రమ రవాణాపై కఠిన చర్యలు:**

ఇసుక రవాణాకు అవసరమైన కూపన్లు, వే బిల్లులు లేకుండా ఎటువంటి అనుమతుల్లేకుండా తరలిస్తే, సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టులో ప్రవేశపెట్టుతామని తహశీల్దార్ స్పష్టం చేశారు. అధికారిక మార్గదర్శకాలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**

సంబంధిత వ్యక్తులు అధికారుల అనుమతి తీసుకుని మాత్రమే ఇసుక రవాణా చేయాలని తహశీల్దార్ సూచించారు. అక్రమ ఇసుక రవాణ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల పాత్ర కీలకం

- పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లపుడు కృషి చేస్తుంది.
- సాయుధ దళ పోలీస్ సిబ్బంది తో నిర్వహించిన దర్బార్ కార్యక్రమంలో వెల్లడించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, ఎంటీ సెక్షన్ , ఎస్కార్ట్ , పిఎస్ఓస్, బీడీ టీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది మరియు అధికారులతో జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర జిల్లా పోలీస్ కార్యాలయంలో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి పోలీస్ స్పెషల్ పార్టీ, ఎంటి సెక్షన్ , ఎస్కార్ట్ , పిఎస్ఓస్, బీడి టీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలను, వినతులను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతులను, సమస్యలను వెంటనే పరిష్కరించే విధముగా కృషిచేస్తాను అని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో సాయుధ దళ పోలీస్ పాత్ర కీలకం అని, జిల్లా లో సాయుధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడం తో పాటు ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సంక్షేమం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజు వ్యాయామం, యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు.

పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. నిరంతరం విధులలో ఉండే సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. సిబ్బందికి విధులలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని వారిపై ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా అధికారులకు ఎస్పి గారు పలు ఆదేశాలు జారీ చేశారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజలలో పోలీస్ శాఖ కు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా కృషి చెయ్యాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్, లోన్ ఆప్స్ జోలికి వెళ్లకూడదని, గుర్తు తెలియని మొబైల్ నెంబర్ నుండి ఓటిపి గాని, కాల్స్ వస్తే ఓటిపి వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని సిబ్బందికి తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు అన్నిరకాలుగాఅండగాఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె.నరసింహ రెడ్డి, సాయుధ దళ డి.ఎస్పి యాకూబ్ రెడ్డి, ఆర్ఐ సంతోష్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, సాయుధ దళ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 25, 26, 27 తేదీలలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో.... తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. ఏఐకేఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు తేదీ ఈ నెల 25, 26, 27 రోజులలో బిఎల్ఎన్ గార్డెన్ మాధవ నగర్ నిజామాబాద్ లో నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర్ భూమన్న ఈ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడడం జరిగింది. రాష్ట్ర రైతు సంఘం అనుబంధ సంఘం అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11 లక్నోలో స్థాపించబడిందని జీసస్ స్వసంత్రం సాధనకు బ్రిటీష్ సామ్రాజవాదుల సృష్టించబడిన జమిందార్ విధానాన్ని రద్దు చేయాలని దున్నేవారికి భూమి ఇవ్వాలని రైతు రుణాలను రద్దు చేయాలని పంటలకు గిటపాడు ధర కల్పించాలని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకది రద్దుకై భూసంజ వ్యవస్థ రద్దుకై జమీందారుల విధానాన్ని నిజం నిరంకుషాన్ని పాలనను తుది ముట్టించడానికి జరిగిన విరోచిత రైతాంగ సాయుధ పోరాటంలో ముందు వరుసలో వేయించిన వీరులు రావి నారాయణరెడ్డి ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి రైతుల సమస్యలపై పరిష్కారానికి తాటి నుండి నేటి వరకు నిరంతరంగా పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర సంఘం వారి స్ఫూర్తితో నిజామాబాద్ పట్టణంలో రాష్ట్ర మూడో మహాసభలు నిర్వహించడం జరుగుతుంది

అదేవిధంగా డాక్టర్ స్వాములత కమిటీ సూచనల మేరకు పంటలకు అయ్యే ఖర్చు అదనంగా జోడించి 50% మద్దతు ధర ఉదయించాలని అలాగే రైతు రుణమాఫీ చేయాలని రైతు వ్యతిరేక 3 కేంద్ర వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని సుదీర్ఘంగా 16 నెలల పాటు నిరంతరం ఢిల్లీలో సరిహద్దుల్లో మూసివేసి చలిలో ఎండలో సాగించిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వము మూడు చట్టాలను రద్దు చేయడం జరిగింది. ఈ రైతుల ఘనవిజయం మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయిస్తామని ప్రధానమంత్రి రాతపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగింది, ఇప్పటికీ మూడు సంవత్సరాల అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేని కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని ఉద్యమాలను రైతులు నిరంతరం కొనసాగిస్తారని ఆయన అన్నారు. రైతులు చేస్తున్న డిమాండ్ల పట్ల నేటికీ కేంద్ర ప్రభుత్వము ఇటీవల కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని సైదా పత్రము దీని ప్రకారము ప్రస్తుతం ఉన్న ప్రభుత్వము మార్కెట్ యార్డ్ స్థానంలో ప్రైవేటు మార్కెట్లో ఏర్పాటు చేయుటకు ఇస్తున్నారు ఇది రైతు వ్యతిరేక చర్య విధానాన్ని విరమించుకోవాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడానికి రైతులకు ప్రజలకు వ్యతిరేకమైన కొత్త వ్యవసాయ ముసాయిదా రద్దు చేయాలని పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని రుణమాఫీ పంట బీమా రైతు భరోసా పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే కౌలు రైతులకు గుర్తించి రుణా అర్హత కార్డ్ ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఎడిబేళ్లు కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్న, నిజామాబాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అడ్డంకి రాజేశ్వర్ ,సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, కామారెడ్డి తెలంగాణ రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం దేవయ్య, మల్లేష్, నరసయ్య, బాలరాజు, ఈశ్వర్, సాయిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొని అధికారులు మరియు స్కూల్ పిల్లలతో కలిసి మానవహారం లా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర గురించి ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి ప్లాస్టిక్ కవర్ వాడకు - ప్రాణాలు తీయకు , ప్లాస్టిక్ కవర్ వద్దు - కాటన్ సంచి ముద్దు, ప్లాస్టిక్ నిషేధిద్దాం - ప్రపంచాన్ని సంరక్షిద్దాం, చెత్త ఉంటే పెంట - తీసేస్తే పంట, రోడ్లపై చెత్త వేయకు - పర్యావరణాన్ని పాడు చేయకు, వంటి నినాదాలతో పురుషోత్తపట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ కార్యాలయాలైన గ్రామపంచాయతీ ఆఫీస్, అంగన్వాడీ పరిసర ప్రాంతాలు పురుషోత్తపట్నంలోని ఎంపీపీ స్కూల్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ,, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, స్కూల్ మాస్టర్ బద్ది ప్రసాద్, వెంకటరమణ, మరియు అంగన్వాడి ఆశా, వెలుగు, హెల్త్ డిపార్ట్మెంట్ల వారు మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ వర్గీకరణ హామీ విస్మరణ - రేవంత్ రెడ్డిపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం

**ముదిగొండ నీలగిరి వార్త మార్చి 15.**



ముదిగొండ, మార్చి 15: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలుపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి మాదిగలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరిస్తూ మాదిగ జాతిని మోసం చేస్తున్నారని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట 5వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు నిర్వహించారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పడిశాల నాగేశ్వర రావు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి నూకల నాగేశ్వరరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ, "రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేసిన నంబర్ వన్ మోసగాడు" అని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగలకు ఉద్యోగాల్లో న్యాయం చేస్తానని గతంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, నేడు తన మాటను తానే తిరస్కరించారని ఆరోపించారు. మాదిగ జాతిని విస్మరించి, మాలలకు ఒత్తిడి తేవడాన్ని తీవ్రంగా ఖండించారు.

**కాంగ్రెస్‌కు మాదిగల కక్షసాధింపు:**

"గత పాలకులకే మాదిగలు గుణపాఠం చెప్పారని, అదే గతిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు కూడా అనుభవించాల్సి వస్తుంది" అని ఎమ్మార్పీఎస్ నేతలు హెచ్చరించారు. "సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు.

ఈ నిరసన సందర్భంగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని, మాదిగల హక్కుల కోసం పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, ఉద్యోగాల్లో మాదిగలకు హక్కులను కట్టబెట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. మాదిగ జాతి తిరగబడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చరిత్రగతమవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి లంజపల్లి భద్రం మాదిగ, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి కట్టకూరు సురేష్ మాదిగ, పాతకోటి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి జాతరలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ



**ముదిగొండ నీలగిరి వార్త మార్చి 15.**

ముదిగొండ, మార్చి 15: ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామంలో జరుగుతున్న అంకమ్మ తల్లి జాతరలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను ఆమె పరి శీలించి సమీక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారమే డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు చెల్లించాలి

**ఎస్టిఓలో తిరస్కరించిన బిల్లులను ఆమోదింపజేయాలి**

**సిఐటియు ఆధ్వర్యంలో డైలీ వేజ్ వర్కర్ల ఆందోళన**

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

మార్చి 17 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ప్రకటించిన సిఐటియు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్

జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారమే డైలీ వేజ్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలని అదేవిధంగా యస్ టి ఒ లో తిరస్కరణకు గురైన జీతాల బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్ల జీతాల బిల్లు భద్రాచలం ఎస్ టి ఓ లో తిరస్కరణకు గురి కావడంతో సిఐటియు ఆధ్వర్యంలో ఎస్టీవో సుభద్ర ని కలిసి బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎస్టిఓ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం చేసిన బిల్లును తిరస్కరించామని జీవో 64 ప్రకారం బిల్లు పంపిస్తే ఆమోదం తెలుపుతామని పేర్కొన్నారు. లేదంటే జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం వేతనాలు చెల్లింపుకు సంబంధించి బిల్లు పాస్ చేయడం మూలాన భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే సమస్యలకు బాధ్యత వహిస్తామని ఐటిడిఏ డిడి కార్యాలయం నుండి డిక్లరేషన్ ఇస్తే బిల్ ఆమోదిస్తామని ఎస్టీవో తెలిపారు. దీంతో ఐటీడీఏ వద్దకు చేరుకున్న డైలీ వేజ్ వర్కర్లు డిడిని సంప్రదించి ఎస్ టి ఓ చెప్పిన విషయాన్ని డీడీ దృష్టికి తీసుకెళ్లగా డి డి ఐ టి డి ఏ వారు ఒక లేఖను భద్రాచలం %బూ%కార్యాలయానికి పంపించారు. ఆ లేక భద్రాచలం ఎస్ టి ఓ అధికారులు కోరిన విధంగా లేని కారణంగా దాన్ని కూడా %బూ%అధికారులు తిరస్కరించారు. దీంతో ఐటీడీఏ వద్ద డైలీ వేజ్ వర్కర్లు ధర్నా నిర్వహించారు .ఈ విషయంపై స్పందించిన ఐటీడీఏ డిడి డైలీ వర్కర్ల తోటి మాట్లాడుతూ ధర్నాను విరమించాలని సోమవారం ఐటీడీఏ పీవో తోటి సంప్రదించి ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపుతామని విజ్ఞప్తి చేశారు. అయితే జీతాల సమస్య మీద గత కొంతకాలంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్%జ×ుఖ% సోమవారం నుండి అనగా మార్చి 17 నుండి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించుకున్నది. తక్షణమే జీఓ 64 రద్దుచేసి జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం డైలీ వేజ్ వర్కర్లు పొందుతున్న వేతనాలకు చట్టబద్ధత కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది.ఆందోళన పోరాటంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి ,ఎస్ టి ఓ కార్యాలయంలో జరిగిన సంప్రదింపులు కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి లక్ష్మీనారాయణ, బందు వెంకటేశ్వర్లు. ఐటిడిఏవద్ద జరిగిన ధర్నాలో డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కౌసల్య, రాధా మంగమ్మ ,ముసలయ్య సరోజిని ,సమ్మక్క, పాపయ్య ఈశ్వర్, కుమారి, పద్మ, లక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఘన స్వాగతం



**నేలకొండపల్లి నీలగిరి వార్త మార్చి 15.**

నేలకొండపల్లి, మార్చి 15: భీమ్ దీక్ష సందర్భంగా నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రానికి శనివారం ఉదయం విచ్చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి బీఆర్ఎస్ మధిర డివిజన్ నాయకులు మొండితోక జయకర్, బంకా మల్లయ్య, గద్దల స్వామి, కోట శ్రీకాంత్, వినయ్ తదితరులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "అధ్యయనం - ఆర్థికం - ఆరోగ్యం" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అమలు చేసుకోవాలని సూచించారు. వారంలో కనీసం ఒక్క రోజైనా ఉపవాసం పాటించాలని లేదా 16 గంటల పాటు ఫాస్టింగ్ చేయాలని పేర్కొన్నారు.అలాగే, ప్రతిరోజూ ఒక గంట వ్యాయామానికి, మరో గంట అధ్యయనానికి కేటాయించాలని లేదా వారంలో కనీసం ఒక రోజు అయినా ఈ విధంగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రాంగణమంతా "జై భీమ్" నినాదాలతో మార్మోగింది. ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన భీమ్ దీక్ష కార్యక్రమంలో యువకులు, చదువుకున్న మేధావులు, మహిళలు, ఉద్యోగులు, స్వేరోస్ భారీగా హాజరయ్యారు.

## చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ



ముదిగొండ నీలగిరివార్త మార్చి 15.

ముదిగొండ, మార్చి 15: రైతులకు సాగునీరు అందించడం ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. శనివారం కమలాపురం గ్రామపంచాయతీలో మండల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సమస్యలను మండల అధికారులు గుర్తించి, వాటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా తగిన పరిష్కార మార్గాలను చూపవచ్చని సూచించారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నా, వాటిపై తక్షణమే స్పందించి పరిష్కారం చేసేందుకు అధికారులు ముందుకు రావాలని ఆమె పేర్కొన్నారు. సాగునీరు పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని, వ్యవసాయాధికారులు, నీటిపారుదల అధికారులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎగ్జామ్స్ మెటీరియల్ అందజేత



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

నేడు టిఎస్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఉన్న హై స్కూల్ భద్రాచలం నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థి లకు రైటింగ్ ప్యాడ్, పెన్సిల్, ఎరేజర్, మరియు పౌచ్ ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఎందరో విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే పెద్ద ఆఫీసర్లు అయ్యారని, అటువంటి వారందరినీ ఆదర్శంగా తీసుకొని మీ భవిష్యత్తుని విద్య ద్వారా బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత మీ మీదే ఉన్నదని తెలుపుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలందు అత్యధికమైన మార్కులుతో ఉత్తీర్ణులు అవ్వాలని తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ టీఎస్జీవోస్ భద్రాచలం వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుమర్తి అపర్ణ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా, శ్రీనివాస్, సీతారాములు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి సీపీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను తొలి సరిగా సందర్శించారు. ఈ రోజు మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, సిబ్బంది గృహ సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి అక్కడ ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి. పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ వేణు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేపు సియం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా శివుని పల్లె గ్రామ శివారు ప్రాంతంలో జిరిగే బహిరంగ సభకు ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో సమీక్షా చేశారు. ప్రధానంగా, సభాస్థలి, హెలిపాడ్ల వద్ద పోలీస్ బందోబస్త్, అలాగే వాహన పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధికరణతో సభ తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యవర్గ సభ్యుల సమావేశం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన ఎదురవుతున్న ఇబ్బందులను గత ములో మార్కెటింగ్ అధికారుల దృష్టికి చాంబర్ ఆఫ్ కామర్స్ పలు లేఖల ద్వారా తీసుకపోవడం జరిగినది. వీటిపై స్పందించిన మార్కెటింగ్ అధికారులు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ ఉప్పుల శ్రీనివాస్ , డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ సురేఖ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ సురేంద్ర మోహన్ %×.ూా.ా% , డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ లక్ష్మీబాయి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ రవికుమార్ శనివారం రోజున ఉదయం 11:00 గ.లకు హైదరాబాద్ లోని వారి కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశమునకు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి వారి కార్యవర్గ సభ్యులు హాజరైనారు. ఈ సమావేశంలో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లో ప్రతి సీజన్లో రైతు సరుకుల రాకతో మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాల కొరతతో రైతులు, వ్యాపారులు, గుమాస్తాలు, దడువాయిలు హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులు ముఖ్యముగా ఇంటర్నెట్ వైఫై సరఫరా లో తరచూ ఆటంకాలు ఏర్పడడం వలన బ్లూటూత్ నెట్వర్క్ పనిచేయక సరుకుల తూకంలో ఏర్పడుతున్న ఆలస్యమును, రైతు సరుకులు నిలువచేసిన ప్రదేశాలలో వీధి దీపాలు లేక మరియు సిసి కెమెరాలు పనిచేయక పోవడం వలన జరుగుతున్న దొంగతరాల నివారణ, యార్డులలో సరియైన రోజువారి క్లీనింగ్ లేకపోవడం వలన మిర్చి ఘాటు, దుబ్బ, ధూళి వలన ఊపిరి ఆడక శ్వాసకోశ ఇబ్బందులు నివారణ, అత్యవసర పరిస్థితులలో మార్కెట్ ఆవరణలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు వైద్య పరికరాలు, ఔషధములు సదుపాయములు లేకపోవడం వలన ఎదురవుతున్న అనేక సమస్యలను అధిగమించడానికి తీసుకోవలసిన చర్యలు, మార్కెట్ యార్డ్ చుట్టుపక్కల విస్తరించి ఉన్న మిర్చి కల్లాలు పౌడర్ పరిశ్రమలు కాటన్ జిన్నింగ్, గ్రౌండ్నట్, ఆయిల్, కోల్డ్ స్టోరేజీ పరిశ్రమలకు రైతు సరుకుల రవాణాకు రోడ్డు సౌకర్యము లేక ఎదురవుతున్న ఇబ్బందులను లేఖల ద్వారా విన్నవించిన విషయము అట్టి సమస్యలు పరిష్కరించుటకు అధికారులు ఇచ్చిన హామీలు వాటి అమలు లేకపోవడం వలన ఎదురవుతున్న ఇబ్బందులను సమావేశంలో మార్కెటింగ్ అధికారులకు సవివరముగా వివరించి చర్చించడం జరిగినది. అంతియేగాక ఛాంబర్ కార్యాలయమునకు రైతులకు అత్యాధునిక వ్యవసాయ పద్ధతుల సాగుకు అవగాహన సదస్సులు, సరుకుల ఎగుమతి కోసం పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు మొదలగు విషయాలపై సదస్సులు నిర్వహించడానికి కేటాయించిన 35 గుంటల స్థలమునకు నామమాత్రపు లీజు నిర్ణయించి కార్యాలయ నిర్మాణమునకు కావలసిన అనుమతులు మంజూరు చేస్తామని, మార్కెట్ యార్డులలో రైతు సరుకుల దొంగతనాలు జరుగుతున్నందువలన ప్రస్తుత సెక్యూరిటీ ఏజెన్సీలను తొలగించి వారి స్థానంలో కొత్త ఏజెన్సీని సత్వరమే నియమిస్తామని హామీ ఇచ్చినారు. ఈ సమావేశమునకు చాంబర్ మాజీ అధ్యక్షులు కటకం పెంటయ్య , చాంబర్ కోశాధికారి అల్లే సంపత్ ,కార్యవర్గ సభ్యులు కైలాస హరినాథ్ , సలహాదారు వెల్ది చక్రధర్ , అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎన్ రెడ్డి లింగారెడ్డి , కాటన్ సెక్షన్ కార్యదర్శి కట్కూరి నాగభూషణం , చిల్లిస్ సెక్షన్ కార్యవర్గ సభ్యులు కంచ సదానందం మొదలగువారు హాజరైనారు.

## వరంగల్ కలెక్టరేట్లో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

### జ్యోతి ప్రజ్వలన చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ వినియోగదారుల హక్కుల 2025 దినోత్సవాన్ని స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన అనే అంశంపై వినియోగదారులను చైతన్య పరచుటకు ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసిందన్నారు. ఇండస్ట్రియలైజేషన్ గ్లోబలైజేషన్ వల్ల వచ్చిన సమస్యలను అధిగమించినట్లయితే సుస్థిరమైన జీవితం సాగించ వచ్చని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు కలిగించడంతోపాటు ప్రజల ఆరోగ్యానికి హానికరమని, ప్లాస్టిక్ వాడటం వల్ల క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు సంభవించి మరణించారని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఆరోగ్యపరమైన జీవితం సాగించడానికి ప్రతిరోజు చేయాల్సిన వ్యాయామం ప్రాముఖ్యతను కూడా వివరించాలన్నారు. స్థిరమైన జీవన శైలికి మారడానికి పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను వాడాలని, స్థానిక తాజా ఆహారాన్ని వినియో గించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా జాతీయ కమిషన్ సభ్యులు నరసింహారావు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎం వి ఐ శోభన్ బాబు, ఎన్పీడీసీఎల్ ఎస్సి గౌతమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, డిసిఐసి, డీసీపీసీ అధ్యక్షులు రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, జిల్లా చౌక ధరల అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, జిల్లా ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీస్ అధ్యక్షులు, సభ్యులు, పెట్రోల్ బంక్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట నీలగిరి వార్త.

పైలెట్ ప్రాజెక్టు కింద నేటి నుండి జిల్లాలోని 11 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్. ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటనె మెష్లు ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న 6 నుండి 9 తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో ఈ నెల 8వ తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగింది.

ఇది వరకే వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో విద్యాభ్యసిస్తున్న 6 నుండి12 వ తరగతి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు ప్రతి శనివారం నాలుగు వారాల పాటు స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి 10, 12 తరగతి పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులకు ప్రోత్సహిస్తూ వారికి ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు , ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోనే విధంగా ఈ కార్యక్రమం ద్వారా వివరించి ప్రోత్సహించడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

డ్రైవర్, కండక్టర్లకు గమనిక

ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మేనేజ్ మెంట్ వారు ఈ రోజు నుండి ప్రతి రోజు 11.30 గంటల నుండి డిపో గేట్ వద్ద (సెక్యూరిటీ వారి వద్ద ) మజ్జిగ పాకెట్స్ పంచబడును. కావున ప్రతి ఉద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## పన్ను వసూళ్లలో వేగం పెంచండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.

### పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పన్ను వసూళ్లలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం డిప్యూటీ కమిషనర్లు పన్నుల అధికారితో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి వేగవంతంగా వస్తువులు చేయడానికి తగ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుందని కేవలం 15 రోజులు మాత్రమే పన్నులు వసూలు చేయడానికి అవకాశం ఉందని కావున రెవెన్యూ అధికారులు సిబ్బంది నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిర్ని బావి వద్ద కాల్పులు జరగలేదు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొమ్మాల జాతర సందర్భంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా సదరు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగింది. అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదు. కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటన లో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## వివాహ శుభకార్యాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి





వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శనివారం పలు కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు విహా శుభ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.